Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 5 సంచిక 39 | నెల్లూరు 4-12-36 శుక్రవారము | సం॥ చందా 3-0-0 విడిప్రతిక ఒక అణా

## నెల్లూరులో పిఠాపురం గ్రామఫోను ప్లేటు.

గ్రామఫోనుప్లేటు క్రొత్తగా వచ్చినపుడు అందరు అమితాశ్చర్యంతో వింటుండేవారు. మొదట మొదట ఏ డబ్బుగలవారు కొందరు కొంటూవుండేవారు. కడకు అది ఎక్కడజూచినా కాఫీహోటళ్లలో క్షౌరశాలల్లో ఇక్కడా అక్కడా అననేల ప్రతిచోట కనపడుతుంది నేడు. వాటరకాలవి మూలబడేకొద్దీ 20వ శతాబ్దంలో క్రొత్తక్రొత్త ప్లేటులు తయారవుతున్నాయి. మునుపటి వాటికి జీవం లేకుండా వుంటే యిప్పటివాటికి జీవం కలిగివుంది.

పిఠాపురం మహారాజాగారు సపుత్రిసమేతంగా 29 తేదివాడు నెల్లూరు విచ్చేసినారు. అది ఒక అపూర్వదినం సింహపురీయులకు. ఎందుకంటే గొప్పవారి దర్శనమైందనిగాదు. జీవంకల గ్రామఫోనుప్లేటు వినడానికి లభించిన అవకాశానికి సంతోషపడాలె. సాయంత్రం 5-30 గంటలకు రాహుకాలమనే శుభముహూర్తమున పురమందిరాన సభ ప్రారంభమైంది. తన జమీందారీలో రైతులు అల్లాడుతుంటే అక్కడ చక్కపెట్టుకోలేక ఆయన చెన్నరాష్ట్రాన్నంతా వ్యాప్తి చెందుతానని ప్రయత్నించడం గొప్ప ప్రహసనం అని యువకులంతా తమాషా చూడడానికొచ్చేరు. హాలు క్రిక్కిరిసిపోయింది. ఏదో ఒక క్రొత్త వింతచూడడానికంటే పొర్లబడరు ప్రజలు? అలాగె జరిగింది ఆనాడుకూడా.

అమంచర్ల సుబ్బుకృష్ణరావు పంతులుగారు అగ్రాసనాధిపత్యము వహించారు. సభ్యులంతా యీ నూతన పీపిల్సుపార్టీయందు పడిపోయినా రనుకున్నారు. ఈలా ప్రజలు తన్ను సందేహిస్తారనే పంతులుగారు తెలుసుకొని ముందుగా నమస్కారబాణాలు వేశారు, తాను ఆపార్టీలో చేరలేదని యేదో సభాధ్యక్షత వహించమంటే, మహారాజుగారు పూర్వం శాసనసభలో తోటిసభ్యులుగ కొంతకాలం వుండినందువల్ల వారిపట్ల వ్యక్తిగత అభిమానంచేత నాటి అధ్యక్షత పదవికి అంగీకరించానని. అంటే యీపార్టీ తనకునచ్చ లేదన్నమాటేగా!

మీరు కుర్చీలోకూర్చున్న వెంటనే ప్రేక్షకులు కొన్నిప్రశ్నలను అందిచ్చారు. చేవ్రాళ్లులేకుండా కొందరిస్తే చేవ్రాలు చేసియివ్వమన్నారు పంతులుగారు. నాటివుపన్యాసకుల వుపన్యాసం తరువాత వీటికి జవాబు చెప్పబడుతుందన్నారు. అంతట పీఠికాపురాధీశ్వరులు లేచి తమగ్రామఫోనుప్లేటు పలికించారు. పీపిల్సుపార్టీ వారి పత్రికలో జాతి, మత, వైమనస్యములు లేవని, బ్రాహ్మణ బ్రాహ్మణేతర [illegible] మతభేద[illegible] లేవని, ఈ పార్టీ నిరుద్యోగము, దేశదారిద్ర్యం నిర్మూలంగావిస్తుందని కార్మిక కర్షకులకు లాభాలు కలుగుతాయని, మరకొన్ని కలవని, ప్రజలంతా రాబోవు శాసనసభా ఎన్నికల్లో యీపార్టీకే ఓటుచెయ్యాలని యీప్లేటు పలికింది. తరువాత యువరాజగారు లేచి ప్రజలకు ఏపార్టీమంచిదని తోస్తుందో! ఆ పార్టీకే తమ ఓటివ్వొచ్చన్నారు. ఉపన్యాసాలనంతరం సభ్యులు తమ ప్రశ్నలేమైనాయని అడగమొదలెట్టారు.

ఈ ప్రశ్నలకు సమాధానం యివ్వ[illegible] వలసింది ఉపన్యాసకులు. వారు తమ ఉపన్యాసాలు పూర్తి కావడంతోటే నోటికి తాళాలు వేశారు. పంతులుగారు ప్రశ్నలకు సమాధానం చెప్పబడును అని ఒకముక్క చెప్పింటే గలభా లేకుండా పొయ్యేది. కాని పంతులుగారు ఏవేవో కుంటి సమాధానాలు చెప్ప మొదలుపెట్టారు. దానితోగూడా గలభాపుట్టింది. ప్రశ్నలకు సమాధానమిచ్చి ప్రజల సంశయాలను తొలగించ పూనుకొలేనివారు మహా మ్యానిఫెస్టోలో యివి వున్నాయి అవి వున్నాయి అవి మాత్రం ఎందుకు చెప్పుకోవాలి? మేమొక క్రొత్తపార్టీ లేవనెత్తాము, మేము దేశానికి పంకివచ్చేవారమని తోస్తే ఓటివ్వాలి లేకపోతే పొండి అని ఒక్కమాట చెప్తే చాలదా? ఆకాస్త కంఠశోష, ఎనర్జిమాత్రం ఎందుకు వృథా కావాలి?

రైత్వారీ రైతులవలనే జమీందారీ రైతులుకూడా శిస్తు రెమిషన్ పొందడానికి అర్హులుగారా? ఈవిషయంలో పిఠాపురంవారి అభిప్రాయమేమి? తమ ఎస్టేటులో శిస్తు రెమిషన్ ఎంతవరకు ప్రవేశపెట్టుతారనియు, గత నాల్గు [illegible]లో పిఠాపురం ఎస్టేటులో శిస్తు రెమిషను ఏమాత్రం యివ్వబడిందనియు, హెచ్చు శిస్తు ఎంతవరకున్నదనియు, పిఠాపురంలో ఎ 1 కి రు 30 లు శిస్తు కలదాయనియు ఒక సభ్యుని ప్రశ్నలు. ఈపార్టీ ప్రణాళికలో జమీన్ రైతుల విషయమై ఒక ముక్కగూడ లేదేమి [illegible] యీ పార్టీవారు [illegible] జమీన్ రైతు సంపాదకులు ప్రశ్నించేరు.

టి. వి. [illegible] కమ్యూనల్ జి. వో [illegible] అభిప్రాయమేమని [illegible] మహమ్మద్యులగారు రాబోవు ఎన్నికలలో కాంగ్రెసుపార్టీని జస్టీసుపార్టీని నాశనం చేయుటయేకదా యీ పార్టీ వుద్దేశమని యడిగిరి. కమ్యూనల్ జి. ఓ అధికారుల చేతులోనిదనియు, యీ [illegible] విషయంగా అభిప్రాయాలుండవచ్చునని పంతులుగారు చెప్పిరి. చేవూరు రాఘవరెడ్డిగారు ప్రశ్నలను అందివ్వడానికి ప్లాటుఫారంమీదికి పోగా గోవిందరెడ్డిగారు చేయిబట్టి లాగివేయుట చాల అసభ్యము. రావుసాహెబులకే గాని ప్రతివ్యక్తికిని యీలాటి బహిరంగ సభల్లో ప్రశ్నించడానికి హక్కు కలదు.

ఈ పార్టీ రైతులకోసరం పాటుపడుతుందని అన్నది కాబట్టి జమీన్ రైతులకు కూడా ఆమాట అన్వయిస్తుందని, శిస్తు రెమిషన్ కాస్త పిఠాపురంవారు యిస్తున్నారని తనకు తెలుసని పంతులుగారు సమాధానం యివ్వ మొదలెట్టారు. ప్రశ్నలు వేసింది పార్టీనాయకుల అభిప్రాయానికి గాని పంతులుగారి అభిప్రాయాలకొరకు కాదని జమీన్ రైతు సంపాదకులు ఆక్షేపించినా లాభంలేకపోయింది. పంతులుగారి సమాధానం ప్రేక్షకులకు నచ్చలే[illegible] ఉపన్యాసకులు ప్రశ్నలకు సమాధానమివ్వరు అని పంతులుగారు ఒక్కమాట చెప్పుంటే ఎవరుగాని నోరెత్తటానికి అవకాశం వుండివుండేదిగాదు. కాని ఆ మాట అనడానికి వీలులేదు కాబట్టి ఏదో గారడీచేయ మొదలెట్టారు పంతులుగారు. సభంతా గందరగోళమైంది. [illegible] సుబ్బారావుగారు ఏదో కాస్త వెళ్లబెట్టచ్చారుగాని గలభా సాగింది కాదు. సభ గందరగోళంతో అంత్యమైంది. [illegible] ఉపన్యాసకులు ప్రశ్నలకు సమాధాన మివ్వకుండానే వెళ్లిపోయ్యారు.

ఓ. వి.

# రైతు రక్షణ యాత్రలు.

## తే 28—11—36 ది

——[•]——

### పొన్నూరి.

పొన్నూరి తాలూకా రైతుసంఘ కార్యదర్శి యు. వెంగోపాలరెడ్డిగారి ఆధ్వర్యమున రైతులు స్థానిక రెవిన్యూ అధికారులకర్పించి మహజరు రైతుమహాసభయందు గావించబడిన తీర్మానములు అందించబడెను. శిస్తుభారము తగ్గించవలెనని యు, నీటివసతులు అభివృద్ధిచేయవలెననియు రెడ్డిగారు నివేదించిరి.

### ఉత్తర విశాఖ జిల్లా.

జిల్లారైతుసంఘంవారు ఇచ్ఛాపురంనుండి 19 తేది బయలుదేరి 27 తేది ఇచ్ఛాపురం తాలూకా సంచారం పూర్తిచేసిరి. పుల్లెల శ్యామసుందర రావుగారి నాయకత్వమున శ్రీయుతులు గేదెల వద్రయ్యనాయుడు గుళ్ళ సూర్యనారాయణ రెడ్డిగారు బర్నెల్ల, వెంకాళం సురరయ్య ప్రెక్ట్ల కార్యదర్శి సహా యిందుపాల్గొనిరి. జాతీయ జండాలతో రైతుభజనావళి గీతములు పాడుచు గ్రామములలో రైతురక్షణ సంఘము యొక్క సందేశమును వెదజల్లుచు రైతుసంఘముల యొక్కయు కాంగ్రెసుపట్ల రైతుల కర్తవ్యమును గురించి ఉపన్యసించుచు కాలినడకను ప్రచారము గావించుచున్నారు. ఇచ్ఛాపురం తాలూకాలో 85 గ్రామాలలో సభలు జరిపి 100 మైళ్ళకుపైగా ప్రయాణము సాగించిరి. 28 తేదితో ఇచ్ఛాపురం తాలూకా సంచారము పూర్తి గావించుకొని పర్లాకిమిడి ఎస్టేటు సంచారము ప్రారంభించిరి.

### మదనపల్లి.

మదనపల్లి, దాని పరిసర గ్రామరైతులు 500 మంది 28 తేది సాయంత్రం రైతుపాటలు పాడుచు బ్రహ్మాండమైన ఊరేగింపు గావించి గాంధీ చౌకులో మహాసభ జరిపిరి. సబ్ కలెక్టరు గారిని దర్శించి రైతుప్రణాళికను సమర్పించిరి. సబ్ కలెక్టరువారు 2 గంటలు వారితో రైతు సంఘముల ఆవశ్యకతను గురించి ముచ్చటించిరి. రైతు సంఘములద్వారా అర్జీలు పెట్టుకొన్నచో రిజర్వు ఫారెస్టుకూడా వారి చేతిలోపెట్టించుటకు ప్రయత్నించెదనని కలెక్టరుగారు చెప్పిరి.

### దక్షిణ విశాఖజిల్లా.

జిల్లాయంతట సెల్లాం, సాలూరు, పెదబొండ బొండపల్లి, కొటటూర, గంగన్నపాడు, గలావిల్లి గంగాడ, మొదలగు పెక్కుస్థలములందు 28 తేది రైతులు బహిరంగసభలు జరిపి స్థానిక అవసరాలతో తీర్మానములు గావించి ప్రభుత్వపు టుద్యోగస్థులకు పంపి తమ అపూర్వ ఉత్సాహమును వెలిబుచ్చిరి.

### జలంత్రా ఎస్టేటు.

ఈ ఎస్టేటులో బెల్లపడా, కొల్లాడ, కేశరి పడా, పరియాపిల్లి, మకరాంపురం, కత్తివరం, దూరగాం, సోంపేట, గ్రామములలో సభలు జరిపి, తమకు కావలసిన సహాయముల గురించి తీర్మానములు గావించబడెను.

### మందసా ఎస్టేటు.

కాలకలవ కొత్తపిల్లి, సొంటిపిడి, మామిడిపిల్లి, అంబుగాం, హరిపురం, మెట్టూరు, మకరజోల, మందసా కోటలో సభలు జరుపబడెను. ఈ ఎస్టేటులో 80 గ్రామములకు దుర్భరమైన నగదు శిస్తులు విధించబడి యున్నవి. అత్యధికముగా షుమారు ఎ × 1-కి 100 రూపాయలు ధాన్యం ఫలమున్న పొలము యెకరా 1-కి రూ 20 లు మొదలు రూ 80 వరకు నగదు శిస్తులు విధించబడి యున్నవి ఇప్పుడు × 1-కి ధర రూ 60 లు తగ్గియున్నందున పట్నాయకు సరకులిల్లు సమకూరించి 18 గ్రామములు కత్తుముల కిస్తు రిమిషన్ దావాలు దాఖలుచేయబడియున్నవి. ఈ ఫసలీలోకూడా ధరలు అధ్వాన్నముగా నే యున్నవి. కాన కోర్టుఆఫ్ వార్డుసువారు పరిపాలనకు వచ్చినప్పటికి జల్కేరికముల మరామత్తులు సరిగా జరుగలేదుగాన వెంటనే జలాశ్రయ మరామతులు చేయించవలెనని తీర్మానములు గావింపబడెను. రైతులకు మామూలు ప్రకారము అడవికంచె కంటువరకు వ్యవసాయ పనిముట్లు పశువులమేత మొదలగు సౌకర్యములు ఎస్టేటు ఫారెస్టులో సంపాదించలేనియెడల యిాకనీసపు సదుపాయములు రైతులకు కలుగువిధముగ ఫారెస్టుఆక్టు సవరించవలయునని తీర్మానములు గావించబడెను. ఆంధ్రరాష్ట్ర రైతు సంఘమువారు సూచించిన తీర్మానములన్నియు, జమీందారీ రైతుల కనీసపు కోర్కెల తీర్మానము అన్ని సభలయందు ఆమోదింపబడెను.

### ఇచ్ఛాపురం తాలూకా.

ఇచ్ఛాపురం గవర్నమెంటు ఆధీనములోనున్న కేసులతో బెల్లపడా, ఈదుపురం, తెలవెంక, కపాసుకుద్ది, కిడిర, రాజపురం, గోర్లెంపాడు, బలరాం, పొలావురా, లొద్దపుట్టి, బెలగాం గ్రామములలో రైతుల సభలు జరుపబడెను. ప్రస్తుత కాలములో అమలులోయున్న ఆర్థికమాంద్యము, ధరల తగ్గుదల గమనించి రైతుల ఆర్థికదుస్థితి యేమాత్రము తొలగనందున గవర్నమెంటువారు

---

## బుచ్చి—దుర్వూరు సర్కిలువారికి

గత 28 తేదీజరిగిన జిల్లాబోర్డు యెన్నికలలో బుచ్చి-దువ్వూరు సర్కిలుకుమేము కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేసితిమి.

మానిజయమునకై కృషిచేసితోడ్పడిన ఓటర్లు కాంగ్రెసుభిమానులు కాంగ్రెసు సేవకులు, యువకులు, మిత్రులు మొదలగు వారందరికిని మా కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాము.

ఇట్లు
విధేయులు

బుచ్చి 26-11-36 } మేకపాటి బలరామిరెడ్డి
సుల్తాన్ సాహెబ్ మెలి
యాస్ ఖాన్

---

## పెట్రోలుకుబదులు బొగ్గులు.

జర్మనీలో మోటారుకార్లకు పెట్రోలుబదులు బొగ్గుల నుపయోగించుచున్నారు. కానీ సామాన్యముగ కొంచెము పెట్రోలును ఉపయోగించెదరు. అటుతరువాత ఒక విధమైన బొగ్గులను వాడెదరు. ఇందువలన ఖర్చుతగ్గు చున్నది. కాని పెట్రోలుకార్లకంటె వేగము తక్కువ.

---

గత ఫసలీకంటె శిస్తురెమిషను అధికముగా యివ్వవలెనని అన్నిసభలలో తీర్మానములు గావించబడెను.

### శిగడాము.

ఈ గ్రామమందును పరిసర గ్రామములందును రైతుసంఘములు స్థాపించు విషయమై ప్రజలు ఉత్సాహముగా నున్నారు. రైతుకార్యకర్తలు కృషిచేయుచున్న రామారావు శాస్త్రులు లోగి వెంకటప్పయ్యగారును, శ్రీకాకుళంనుండి సాకేటి గురువులు గారును, బొబ్బిలినుండి సరస్వతుల వెంకన్నగారును శిగడాము ప్రాంతమందు ప్రచారము గావించుచున్నారు.

---

## నాది కాంగ్రెసుపక్షమే!

అమిరిశెట్టి వెంకటసుబ్బయ్యగారిలేఖ.

నెల్లూరు జిల్లాకాంగ్రెస్ సిలెక్ బోర్డు వారిచే నేను నియమింపబడి కావలి తాలూకా బోగవోలుఫిర్కాకు కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచితిని. యితరులు నేను కాంగ్రెస్ కానని జస్టిస్ అభ్యర్థినని పత్రికలలోను యితరచోట్లను ప్రచారంచేసి నాకు అపఖ్యాతితెచ్చుటకు ప్రయత్నించిరి.

యిందుమూలముగా నేను కాంగ్రెస్ వారికిని, యితరులకును, విన్నవించునదేమన, జిల్లా బోర్డులో కాంగ్రెసు సభ్యుడుగానే వుండి కాంగ్రెస్ పార్టీకి అన్నివిధముల సహాయం చేయుటకు తొలుతనుండియు నేను పూనుకొనియున్నాను.

జలదంకిఫిర్కాలో కాంగ్రెస్ తరపున నిలచిన శ్రీ వంటేరుతిరుమలకొండారెడ్డి గారికి శిద్దనకొండూరు గ్రామములో ఒక్క వోటుకూడా వ్యతిరేకముగా పోకుండా సంపూర్ణసహాయం నేను కావించుటయే యిందులకు ప్రబలనిదర్శనము. యికముందు నా కాంగ్రెస్ భక్తిని శంకింపవలదని ప్రార్థన.

ఇట్లు విన్నవించు,
అమిరిశెట్టి వెంకటసుబ్బయ్య.

---

## రోజుకు 30 లక్షల పత్రికలు.

జపానులో వుండే "ఒసాకా మెయినిచీ" అను పత్రిక దినమునకు 30 లక్షల పత్రికలు అమ్ముడు పోతాయి.

---


# ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ (లిమిటెడ్)

## మచిలీపట్టణము.

మా పట్టాదారులకు యింకను హెచ్చుసౌకర్యములు.

(1) పట్టాదారులకు డైరక్టర స్థానములు రెండు ప్రత్యేకింపబడినవి.

(2) మూడువేల రూపాయలకు పట్టాలను పొందిన వారందరు ఓటు చేయనర్హులు

(ఇదివరలో రు 5000 లకు లాభములతోకూడిన పట్టాలను పొందినవారు మాత్రమే ఓటుచేయనర్హులు.
ఇప్పుడట్టి వివక్షతలేకుండా రు 3000 లకు ఎపట్టీ క్రింద భీమా చేసినప్పటికి ఓటుచేయవచ్చును.

(3) పట్టాదారులు స్వయముగా హాజరుకానక్కర లేకుండా ప్రాక్సీ ద్వారా ఓటు చేయవచ్చును.

సక్రమాభివృద్ధిగాంచుచున్న యీ ప్రథమాంధ్ర భీమా సంస్థయందే ఎల్లరును భీమా చేయప్రార్థితులు.
అన్నిచోట్లను మంచి కమీషనుపై పలుకుబడి గల ఏజంట్లుకావలెను.

యర్రమిల్లి మంగయ్య, బి. ఏ., బి, యల్.,
కార్యదర్శి.

## స్పెయిను దేశపు ప్రజలు.

### విప్లవకారులా లేక విద్రోహులా ?

మంగరాజు వెంకటసుబ్బయ్యగారు.

స్పెయిను దేశములోనుండు కమ్యూనిస్టు ప్రభుత్వమునకున్నూ, ఫాసిస్టు ప్రజలకున్నూ ఘోరమైన యుద్ధము జరుగుచున్న విషయము పత్రికా పాఠక మహాశయులకెల్లరకును విదితమే. ప్రస్తుతము అమలులోనున్న కమ్యూనిస్టిక్కు ప్రభుత్వముతో సంగ్రామము నెరపుచున్న ప్రజలు విప్లవకారులా లేక విద్రోహులా? అను సమస్యపై పత్రికలలో మీమాంస జరుగుచున్నది. ప్రజలు విప్లవకారులా లేక తిరుగుబాటుదారులా అను విషయమును తర్కించి నిర్ణయించుటకు ముందు యీ రెండు పదములకు గల అర్థములను గురించి విచారించవలసియున్నది.

'విప్లవము' అను పదమునకు ఆంగ్లభాషలో రెవల్యూషన్ అని అందురు. రెవల్యూషన్ అను పదమునకు అర్థము అమూల సంస్కారము అనగా ఇంతవరకున్నూ అమలులోనున్న నిరంకుశ ప్రభుత్వవిధానమును కూలద్రోసి ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యము గల క్రొత్త ప్రభుత్వవిధానమును అమలులో పెట్టుట. ఇందుకుదాహరణము సోవియటు రిపబ్లిక్కు ప్రభుత్వము.

"విద్రోహులు" అను పదమునకు ఆంగ్లభాషలో తిరుగుబాటుదారులు, ద్రోహులు, క్రియార్థము ప్రభుత్వముతో తిరుగబడు, ఎదిరించు అను అర్థములు కలవు.

కాబట్టి యీ రెండు పదములలో నుండెడి అర్థములకు చాలవ్యత్యాసము కలదు.

విద్రోహులా! లేక విప్లవకారులా అను సమస్యను గురించి తెల్పుటకు కమ్యూనిస్టిక్కు మతమువారికిని ఫాసిస్టు మతమువారికిని గల భేదములను గురించిగూడ కొంత చర్చించవలసియున్నది. రెండు మతములవారును ప్రజాప్రతినిధి శాసనసభ యుండవలెనందురు. అయితే కమ్యూనిస్టిక్కులు ధనస్వామ్యమును, భూస్వామ్యమును ఒప్పుకొనరు. అనగా వ్యక్తిపరమైన ఆస్తులు, భూములు, బాంకీలు, మొదలగునవి యుండకూడదందురు. ప్రభుత్వమంతయు కార్మికుల యొక్కయు, కర్షకులయొక్కయు ఆధీనములో నుండి వారిచే ఎన్నుకొనబడిన ప్రెసిడెంటుకే సర్వాధికార మొసంగెదరు. అతనినే ఆంగ్లభాషలో 'డిక్టేటర్' నియంత అనియందురు. ఇది యనుంగా యజమాని, కూలివాడు అను భేదము లేక వ్యక్తులందరు సమానులుగానై బ్రతుకవలెననియు, నియంతద్వారా ప్రభుత్వమే ప్రజలకు యొకరికొకరికి దగినట్లుగా వారివారి భత్యములకు పంచిపెట్టవలెననియు కమ్యూనిస్టుల మతమై యున్నది.

ఇక ఫాసిస్టు మతమువారు ధనస్వామ్యము, భూస్వామ్యము యుండవలెనందురు. ఈ ఒక్క విషయములోనే యిరు తెగలవారికిని భేదముకలదు ఒకవేళ పెట్టుబడిదారులును, కూలివారికిని తగాదా సంభవించినయెడల ఫాసిస్టు నిబంధనలననుసరించి ఆ కేసును నియంతయే తీర్పుచెప్పి పరిష్కారమొనర్చును.

కాబట్టి రష్యాలోని విప్లవకారులవలె నిరంకుశ ప్రభుత్వమును తొలగించి అమూలసంస్కారముతో కూడుకొనిన ప్రజాప్రభుత్వమును, స్పెయిన్ దేశపు ఫాసిస్టుప్రజలు స్థాపించబోవుటలేదు. వీరు బలహీన ప్రజలను పీల్చి పిప్పిజేయు ధనాఢ్యులను భూస్వాములను అధికారములోనికి తెచ్చిపెట్టనున్నారు:

కాన స్పెయిను దేశపు ప్రజలను "విద్రోహులు" నియే ఘంటాపథముగా నొక్కివక్కాణింపవచ్చును. వీరు యింతమాత్రము విప్లవకారులుగారు. రెబెల్ అనుపదమునకంటె రెవల్యూషన్ అనుపదమునకే యెక్కువ గౌరవస్థానమియ్యవలెను.

### కాంగ్రెసుసభ్యునిపై డిసిప్లినరిచర్య.

చిత్తూరు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులు పి. నారాయణరెడ్డిగారు, మరొకసభ్యుడు పి చిన్నమరెడ్డి గారలు యిటీవల జరిగిన బై ఎలక్షనులో కాంగ్రెసు మాండేటును ఉల్లంఘించిరని కఠినచర్య గైకొనవలెనని ఆంధ్రప్రొవిన్షియల్ కాంగ్రెసు కమిటీ వారికి సిఫారసుచేసిరి.

### తుపాను బాధితుల సహాయార్థము.

గుంటూరుజిల్లా తుఫాను బాధితుల సహాయార్థము మద్రాసు ఆంధ్ర అసోసియేషన్‌వారు 6 తేది మద్రాసు సౌందర్యమహాలునందు గౌ॥ బి. రామచంద్రారెడ్డిగారి సమక్షమున రాధాకృష్ణ నాటకము ప్రదర్శించెదరు.

## శాసనసభ ఎన్నికలు.

### అభ్యర్థులు 2 సం॥ శిక్ష పడియుండకూడదు.

1935 సం॥ అక్టు అనుసరించి ఒకే సారి 2 సం॥ శిక్ష అనుభవించినవారు శాసనసభ ఎన్నికలకు అభ్యర్థులుగా నిలవకూడదనియు, అట్టివారి నామినేషనులను నిరాకరించవలెనని ప్రభుత్వము వారు రిటర్నింగు ఆఫీసరులకు తెలియజేసిరి.

## భారతదేశం దృష్టి జవహరిలాలు పైననే!

### 3-వ మారు కాంగ్రెసు అధ్యక్షస్థానమలంకరింపనున్నాడు.

కాంగ్రెసు అధ్యక్షస్థానమునకు ఐదుగురిపేర్లు సూచించబడెను. సర్దారు వల్లభాయి పటేలు, అబ్దుల్ గఫూర్ ఖాన్ రాజగోపాలాచారి, గారలు తమకొద్దన్నారు. మిగిలిన యిద్దరిలో సుభాసు చంద్రబోసుగారు జైలయందున్నారు. శ్రీయుతులు డాక్టరు పట్టాభిగారు మిగిలియున్నారు ఇంతమంది పెద్దన్నతరువాత వీరుకూడా తప్పక విరమించుకుంటారు. జవహరిలాలుగారు 3-వ మాటు కాంగ్రెసు పీఠమును అధిష్టింపబోవుచున్నారు.




## శ్రీ వినాయక సినిమా, నెల్లూరు

### 1-12-36 మంగళవారం మొదలు.

ప్రజలు అనేక నెలలనుండి ఎదురుచూచుచున్న
పౌరాణిక చిత్రములకెల్ల శిరోభూషణమై భారతావనికి ఆదర్శప్రాయమైన
తులసీమహాత్మ్యపు నీతిగాథకై ఒక లక్ష రూపాయలు వెచ్చించి వ్యయప్రయాసలకోర్చి
తయారు చేయబడిన తెనుగుటాకీ

## సతీ తులసి

మైసూరు, హైదరాబాదు, మద్రాసులలో అనేక వారములు నడచి లక్షలకొలది
ప్రజలచే మెప్పునొందినది.

అసమాన గాన మాధుర్యము - అద్భుత నాట్యప్రదర్శనములు - మధుర కవితావిశేషము - ప్రాచీన
భరతనాట్యము పునర్వికాసము పొందించిన శ్రీమతి రాగిణీదేవి నృత్యము.

—: ముఖ్య పాత్రలు :—

| | | | |
|---|---|---|---|
| సంగీతవిద్వాన్ బి. ఎస్. రాజయ్యంగారు | ప్రబోధనాథుడు | నెల్లూరు నాగరాజరావు | ... ఇంద్రుడు |
| వేమూరు గగ్గయ్య | ... జలంధరుడు | కాశీచెంచు ... | ... ప్రచండ |
| మాధవపెద్ది వెంకట్రామయ్య | ... శివుడు | వెంకటరెడ్డి ... | ... బ్రహ్మ |
| దొమ్మేటి సత్యనారాయణ | ... విష్ణువు | పరబ్రహ్మశాస్త్రి | ... మార్కండ |
| ఘంటసాల కృష్ణయ్య | ... నారదుడు | రామతిలకం ... | ... బృంద |
| పులిపాటి వెంకటేశ్వర్లు | ... శుక్రాచార్యుడు | శ్రీరంజని ... | ... పార్వతి |

—o—

శ్రీ రామా ఫిలింమ్సు, నెల్లూరు.


Printer Publisher, and Editor—N. Venkatarama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.